విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 05, ఏప్రిల్ 2024

ఘనంగా శంభులింగేశ్వర, గ్రామ శిల ప్రతిష్ఠాపన కార్యక్రమం

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం పునఃనిర్మాణ సందర్భంగా, అలయ సంప్రోక్షణ, గణ పతి, సుబ్రహ్మణ్య స్వామి, గౌరిదేవి సమేత నవగ్రహ దేవతల స్థిర విగ్రహ ప్రతిష్ఠ, దేవాలయ శిఖర ప్రతిష్ఠ, అదేవిధంగా శ్రీ గ్రామ శిలా ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే.. బెల్డోణ శ్రీరామనాథ శాస్త్రి వారివిఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి దేవ, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపిటిసి రమేష్, సర్పంచ్ ఓబులేసు, నాయకులు సిపి వీరన్న, ఉప సర్పంచ్ కేసన్న, తిమ్మారెడ్డి, ధనుంజయ, బాషా, కురుబ కిష్టప్ప, సిద్దారెడ్డి, నీలంకటరెడ్డి, నాగరాజు, ఎర్రప్ప, సాకే కొండా, తదితరులు పాల్గొన్నారు.

అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అభ్యర్థి అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేసినట్లు ఆశ్రమ ఫౌండర్ బట్టల ప్రసాద్ బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాడికి మండల పరిధిలోని చందన గ్రామానికి చెందిన ముప్పగౌని శ్రీనివాసులు గౌడ్ కుమార్తె ముప్పగౌని అక్షయ, పుట్టినరోజును యాడికి మండల కేంద్రంలోని అగాపే వృద్ధా అనాథాశ్రమంలో జరుపుకున్నారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు బోజనాలు ఏర్పాటు చేశారు. వృద్ధులకు కేక్ కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ బాష, లక్ష్మీనారాయణ, శివప్రసాద్ పాల్గొన్నారు.

రేపు టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-పామిడి: టీడీపీకి వచ్చే మెజారిటీ పామిడి మండలం నుంచే ప్రారంభంకావాలని పార్టీ శ్రేణులకు గుమ్మనూరు శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. పామిడి పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని పరిశీలించి శుక్రవారం ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందని కార్యకర్తల నాయకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని అన్నారు. అనంతరం బొల్లు శ్రీనివాస్ రెడ్డి. ప్రభాకర్ చౌదరి. మాట్లాడుతూ పామిడి మండలంలో టీడీపీకి బలమైన నాయకులు కార్యకర్తలు ఉన్నారని వారందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి ఈసారి మండలంలో మండలంలో మెజారిటీ అత్యధికంగా వచ్చేలా కృషిచేద్దామన్నారు. స్థానికంగా ప్రజలు వైసీపీ నాయకుల తీరుతో విసిగిపో యారని, ఇప్పటికే చాలామంది టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మ మోహన్, ఆర్ ఆర్ రమేష్, ముసలి రెడ్డి, మండ్ల శ్రీనివాసులు, సుంకప్ప, నల్ల బోతుల శ్రీని వాసులు, రాజేష్ నాయక్, వడ్డే ఆనంద్ బాబు, సుదర్శన్, దేవర పల్లి సుంకి రెడ్డి, తూర్పుంటి ఓబులేసు, ఆచారి, నిమ్మకాయల శీన, గంప మల్లయ్య, తిమ్మప్ప, కొండాపురం మధు పాల్గొన్నారు.

మెకానిక్‌కు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణం స్థానిక లాల్ స్వామి గుడి దగ్గర నివాసముంటున్న మెకానిక్ దూదేకుల రఫీ బ్రెయిన్ స్ట్రోక్‌తో అనారోగ్యానికి గురయ్యారు ఈ విషయాన్ని నూర్ బాష సంఘం ద్వారా తెలుసుకున్న టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, పయ్యావుల కేశవ్ ఆ కుటుంబానికి ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులను అందించడానికి ముందుకు వచ్చారు. వారి తరఫున విజయ ట్యుటోరియల్ ప్రిన్సిపాల్ ఎర్రిస్వామి, నూర్ భాషా దూదేకుల పట్టణ అధ్యక్షులు తయ్యబ్, నూరాని మెడికల్ స్టోర్ కరీం,దస్తగిరి, బాష,పెట్రోల్ బంకు బాబు, నూర్ బాష సంఘం విడపనకల్ మండల అధ్యక్షుడు షాషావలి, పాల్తూరు బారే ఇమామ్ వీరి చేతులు మీదుగా గురువారం అందజేయడమైనది. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినటువంటి పయ్యావుల శ్రీనివాసులు మరియూ పయ్యావుల కేశవ్, ఉరవకొండ నియోజకవర్గ దూదేకుల సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

అంతర్రాష్ట్ర రాత్రి దొంగల ముఠా అరెస్టు

విశాలాంధ్ర-యాడికి: సీఐ నాగార్జున రెడ్డి తన సిబ్బందితో యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు కూడలిలో గురువారం వాహనాల చెకింగ్ చేస్తుండగా అంతర్రాష్ట్ర రాత్రి పూట దొంగతనం చేసే దొంగల ముఠా తెలంగాణలోని జీడిమెట్ల ప్రాంతానికి చెందిన నాగ పల్లి గిరిజన్ కుమార్, అడపా సూర్య చంద్ర, హైదరాబాద్ చందానగర్‌కు చెందిన గుప్పల ప్రేమ్ సాయిలను పట్టుకున్న ట్లు తెలిపారు. వీరి ముగ్గురిపై తెలంగాణ రాష్ట్రంలో గత మూడేళ్ల కాలంలో జీడిమెట్ల, కాచిగూడ,సూరారం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు ఉన్నట్లు తెలిపారు. పట్టుబడ్డ ముగ్గురు దొంగలు గత వారంలో గుత్తి పట్టణంలో, యాడికి మండల కేంద్రంలోని కుంటలోని కిరాణా షాప్‌లో,పెద్దపేట గ్రామంలో బంగారు వెండి ఆభరణాలు దొంగతనం చేశారన్నారు. యాడికి సీఐ నాగార్జున రెడ్డి, సిబ్బంది ఏఎస్ఐ వెంకటేష్,హెడ్ కానిస్టేబుల్ శివ, కానిస్టేబుల్స్ పవన్ కుమార్ రెడ్డి,శ్రీనివాస్, శివ శంకర్ లను జిల్లా అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి,తాడిపత్రి డీఎస్పీ గంగయ్య అభినందనలు తెలిపారు.

అండగా నిలబడదాం.. మెజార్టీతో గెలిపిద్దాం

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం: యల్లనూరు మండలం వేములపల్లి, నిట్టూరు, మేడికుర్తి, పెద్ద మల్లేపల్లి, పీఎం.కొండాపురం, తిరుమలా పురం గ్రామాలలో మన ఊరికి కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ నాయకులతో కలసి ఆయన నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా నీరాజనం పలుకుతూ స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రభుత్వంలో అందిన లబ్ధిని ఆయా కుటుంబాలకు వివరించారు. పేదవాడిగా మీ ముందుకు వస్తున్నా, మీ సేవకుడిగా పని చేస్తానని, రానున్న ఎన్నికలలో మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విన్నవించుకున్నారు. ఎం.వీరాంజనేయులు మాట్లాడుతూ సీఎం జగనన్న చేసిన సంక్షేమ పాలన ముందు ఎన్ని పార్టీల కలయికతో చంద్రబాబు నాయుడు కలసి వచ్చినా టీడీపీకి ఓటమి తప్పదన్నారు. రాష్ట్రాన్ని 14 ఏళ్లు పాలించిన చంద్రబాబు ఒక్కరోజైనా పేదల కోసం ఆలోచన చేయలేదన్నారు. ఆరువందల హామీలిచ్చి వాటిని గాలికొదిలేసారని, మహిళలకు చంద్రబాబు ఎగ్గొట్టిన సున్నా వడ్డీ, రుణమాఫీ వంటి బకాయిలను జగనన్న తీర్చారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని జగనన్న సంక్షేమాభివృద్ధి పథంలో నడిపిస్తే టీడీపీ మాత్రం వారి జేబులు నింపుకున్నారన్నారు. గ్రామాల్లో అవ్వాతాతలకు ఇంటి దగ్గరకు పింఛన్లు ఇవ్వకుండా చేసిన చంద్రబాబు నాయుడుకు ఓటు రూపంలో బుద్ధి చెబుతాం అంటున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్‌ను చేసుకోవడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రతినిధులతో సమావేశమైన మండలాధికారులు

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనం నందు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో సావిత్రి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీఐ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం సూచించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించి సహకరించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సీఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా పారద ర్శకంగా ఎన్నికలు జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వెంకటేష్ టీడీపీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపి ఎం పార్టీ ప్రతినిధులు మాయకుంట్ల మోహన్, బషీర్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించని ప్రధాన పార్టీలు

విశాలాంధ్ర-రాయదుర్గం: రాయదుర్గం రైతు రక్షణ వేదిక ఏర్పడినప్పటి నుండి మనసా వాచా కర్మణా రాయదుర్గంలో రైతులకు అత్య వసరమైన, జీవనాడి అయిన సాగునీటి సాధన కొరకు నిరంతరం రాజకీయ పార్టీలకు అతీ తంగా, కుల మతాలకు అతీతంగా రాయదుర్గం రైతు శ్రేయస్సు కొరకై రాజీలేని పోరాటం చేస్తున్న రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవ స్థాపకులైన గౌని ప్రతాప్‌రెడ్డిపై రెండు ప్రధాన పార్టీలు ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పాటిం చడం లేదని రాయదుర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశార న్నారు. ఒక పార్టీ వారు నేను మరో పార్టీకి అనుకూ లంగా పనిచేస్తున్నానని, మరో పార్టీవారు నేను ప్రత్యర్థి పార్టీకి అనుకూ లంగా పనిచేస్తున్నానని ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ ముందు లేనిపోని ఆరోపణలు చేస్తున్నట్లు తెలియ వచ్చిందన్నారు. ఈ ఆరోపణలను నేను ముక్త కంఠంతో ఖండిస్తు న్నామని, చట్టాలను గౌరవించే రాయదుర్గం వాసిగా, భారతీయ పౌరుడిగా, న్యాయవాదిగా నేను రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులను విన్నవించు కునేది ఏమనగా ఒకవేళ మీకు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాయదుర్గం శాసనసభ్యులుగా అవకాశం వస్తే మీరు అన్నదాతలకు ఏమి చేయగలరో వివరించాలని విన్నవించుకుంటున్నామన్నారు. నిష్పక్ష పాతంగా, రాజకీయాలకు అతీతంగా అన్న దాతల సమస్యలను అధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో విజయ వంతంగా ముందుకెళుతున్న రాయదుర్గం రైతు రక్షణ వేదిక గురించి అవాకులు చవాకులు మాట్లాడరాదని, సాధ్యమైతే మీకున్న తెలివితేటలు పలుకుబడితో రాయదుర్గం నియోజకవర్గం లో వర్షాధారంపై ఆధారపడిన రెండు లక్షల ఎకరాలకు పైగా ఉన్న భూములకు సాగునీరు ఎలా అందిం చాలా అని, అలాగే అన్నదాతల ఇతర సమ స్యల పట్ల దృష్టి సారించాలని, రైతన్నల సమస్యల పరిష్కారం కోసం పరితపించాలని కోరుతున్నామన్నారు.

ముఖ్యమంత్రి నిలువెత్తు చిత్రాలతో కనిపిస్తున్నా...

విశాలాంధ్ర-పామిడి: అక్కడా.. ఇక్కడా ఎందుకు.. డైరెక్టుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గేట్ పక్కనే కోడ్ ఉల్లంఘన జరుగుతున్నా. పట్టించుకునేవారే కరవయ్యారు. గుంతకల్లు నియోజక వర్గంలోని పామిడి బీసీసీ రోడ్డు పక్కనే ఉన్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీ, వచ్చే ప్రతి ఒక్కరికీ కనిపించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నిలువెత్తు చిత్రాలతో కనిపిస్తున్నా. ఎవ్వరికీ పట్టడం లేదు. పైగా ఈ రోడ్డు నుండే వివిధ ఉద్యోగులు సచివాలయం ఉద్యోగులు వెళుతూ ఉన్న ఉన్న ఏ ఒక్కరూ స్పందించక పోవడం గమనార్హం. ఎన్నికల నియామావళి అమల్లోకి వచ్చి కొని రోజులవుతున్నా ఫ్లెక్సీ నీ పట్టిం చుకోకపోవడంపై అధికారుల నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చు..

సీడీపీవోల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఎన్ఎస్‌పిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో హిందూపురం ఐసిడిఎస్ సిడిపిఓ రెడ్డి రమణమ్మ ఆధ్వర్యంలో ఆడ పిల్లల సంరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా డిసిపిఓ మహేష్, పిఓలు మురళీధర్, నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరై వాళ్లు మాట్లాడుతూ భేటీ బచావో బేటి పడావో, బాల్యవివాహాలు, ఆడపిల్లలు మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని, బాలికల హక్కులు, బాలికల చట్టాలు, బాలికల సంరక్షణ భద్రత వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శాంతి, అనిత, జయమ్మ ,సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేసి టీడీపీని అధికారంలోకి తెద్దాం : రంగయ్య

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి టీడీపీని అధికారంలోకి తెద్దామని బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు పిలుపునిచ్చారు. రామగిరి మండలం టీడీపీ కార్యాలయంలో గురువారం బీసీ వర్క్ షాప్ తోపాటు సూపర్ సిక్స్ పథకాల గురించి సమావేశం నిర్వహించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాప్తాడు నియోజకవర్గానికి ఎమ్మెల్యే చూపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని దానికి తోడు బీసీలపై దాడులు చేసి కేసులు కూడా పెట్టించారని, అయినా నెరవకుండా ఒత్తిడిని తట్టుకొని టిడిపి అభివృద్ధికి పనిచేసిన వారిని పార్టీ ఎప్పుడూ ఉంటుందన్నారు. అలాగే మనం ప్రజల్లోకి ఎలా వెళ్లే విధానం పై దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ రోజున పోల్ మేనేజ్మెంట్ ను పకడ్బందీగా చేసి మండలంలో మెజార్టీ పెంచుకుందామన్నారు మాజీ మంత్రి పరిటాల సునీతను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. అనంతరం అలాగే పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నాయకులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా ఎంసీ పల్లి పంచాయతీ తిమ్మాపురం, మంగాపురం గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, క్లస్టర్ శివకుమార్, మురళి, ఆక్కులప్ప, పేపరు శీన, సుబ్బరాయుడు, గుర్రంశీన, విశ్వనాథ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదు, సీనియర్ నాయకులు చంద్రప్ప, మాదాపురం శంకర, మాజీ సర్పంచ్ ముత్యాలు, ఆంజనేయులు, పరంధామ, కిష్టప్ప, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రాభివృద్ధిలో ఎలక్ట్రానిక్స్ కీలకం..

విశాలాంధ్ర- జెఎన్ టీయూఏ: దేశ సమగ్ర అభివృద్ధిలో ఎలక్ట్రానిక్ రంగం పాత్ర అత్యంత కీలకమైనదని ఉపకులపతి ఆచార్య జి. వి.ఆర్. శ్రీనివాస రావు పేర్కొన్నారు. గురువారం ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ - మెర్జ్ 2కె24 అనే జాతీయ సదస్సు ను వీసీ , ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ వి.సత్యనారాయణ ప్రారంబించారు. అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ ..చిన్న ఆలోచనలే రేపటి రోజున గొప్ప విషయాలకు నాంది పలుకుతాయని, ఎలక్ట్రానిక్స్ రంగంలో ఎంతో అభివృద్ధి చెందినదని, వి ఎల్ ఎస్ ఐ, ఎంబెడెడ్ సిస్టం, పవర్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిపిసియల్ ఇంటలిజెన్స్ విభాగాలు ముఖ్య పాత్ర పోసిస్తున్నాయని తెలిపారు. శ్రీ మనోహర్ చేనేకల్, సీనియర్ ఇంజినీర్ లీడర్, జెడ్ ఎఫ్ కమర్షియల్ వెహికల్ సొల్యూషన్స్ లిమిటెడ్, హైదరాబాద్ (కళాశాల పూర్వ విద్యార్థి) మాట్లాడుతూ ఇన్‌స్టిట్యూట్ ఇండస్ట్రీల మధ్య సంబంధాలను మెరుగు పరుచుకుంటే విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు ప్లేస్ మెంట్ అవకాశాలను అందిపుచ్చుకొని గొప్ప గొప్ప కంపెనీలలో ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. అనంతరం ప్రాజెక్టు ఎక్స్‌పో, పోస్టర్ కాంపిటేషన్, సర్క్యూట్ హంట్, క్విజ్, కోడింగ్ ప్రోగ్రాములలో వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఇ. అరుణ కాంతి , ఈసీ ఈ విభాగాధిపతి డా.జి.మమత, కోఆర్డినేటర్ డి.లలిత కుమారి, సుమలత, పి. రమణా రెడ్డి, భువన విజయ , కే.యఫ్. భారతి, ఎ.పి. శివకుమార్, డి.విష్ణువర్ధన్, ఎం.రామ శేఖర రెడ్డి, కల్యాణి రాధ, అజిత ,ఆచార్య ఎంఎన్ గిరిప్రసాద్, స్టూడెంట్ కోఆర్డినేటర్ శ్రీ జాకీర్ హుసేన్, వివిధ విబాగాది పతులు, భోధన, భోధనేతర ఎలక్ట్రానిక్ విభాగం విద్యార్థులు పాల్గొన్నరు.

జిల్లా కలెక్టర్‌గా వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంత జిల్లా కలెక్టర్ గౌతమిని రాష్ట్ర ఎన్నికల అధికారి బదిలీ చేయడమైంది. ఆమె స్థానంలో జిల్లా నూతన కలెక్టర్‌గా వి. వినోద్ కుమార్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రిన్సిపల్ సెక్రెటరీ అవినాష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం రాత్రి 8 గంటలకు బాధ్యతలు చేపట్టాలని ఆదేశించారు.

నూతన ఎస్పీగా అమిత్ బర్దార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా ఇన్చార్జి ఎస్పీగా ఉన్న ఆర్ విజయభాస్కర్ రెడ్డి నుండీ గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో నూతన ఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికలు- 2024 జిల్లాలో ఎలాంటి ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. నూతన ఎస్పీ జిల్లా యంత్రాంగంతో కలసి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేస్తామన్న ఎస్పీ ఎలాంటి సమస్యలు, సవాళ్లు ఉన్నా సమిష్టిగా ఎదుర్కొని పరిష్కరిస్తామన్నారు. చట్టపరంగా ముందుకెళ్తాం : ఎన్నికల వేళ జిల్లా ప్రజలకు, అభ్యర్థులకు ఏవేని సమస్యలుంటే ఆయా పోలీసుల దృష్టికి తీసికెళ్లాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు

వివాహవేడుకల్లో శంకర్ నారాయణ, పైలానరసింహయ్య

విశాలాంధ్ర-శింగనమల: నియోజకవర్గంలోని నార్పలమండలం సమీపంలోని తాతయ్య ఆశ్రమం వద్ద నిర్వహించిన రామమోహన్ లక్ష్మీజ్యోతికళ వివాహానికి అనంతపురం పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్ నారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలు వివాహవేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

మానవ రుగ్మతలకు ఔషధం ధ్యానం..

విశాలాంధ్ర -జేఎన్టీయూఏ: ధ్యానం మానవ రుగ్మతలకు ఔషధం వంటిదని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్. ఎం అనంత రాముడు, పిరమిడ్ మాస్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ధ్యానం, మానవ విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలిలో ఎదురవుతున్న సమస్యలకు చక్కని పరిష్కార మార్గాలను చూపగలదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామమూర్తి, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ మాధవి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఉరవకొండ పట్టణంలో గురువారం బిలాల్ మసీద్, జామియా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఉరవకొండ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. అంతకుముందు ఆయన దర్గాలో ముస్లిం సోదరులతో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ సహకారంతో పెన్నహోబిలంలో హైమాక్స్ లైట్లు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సమీపంలో అనంతపురం కెనరా బ్యాంక్ సహకారంతో రూ.1.71 లక్షల తో ఐమాక్స్ లైట్లును ఏర్పాటు చేశారు. వీటి ఏర్పాటు తో రాత్రి వేళల్లో ఆలయ తూర్పు, ఉత్తర ముఖ ద్వారాల వైపు వెలుగు సంతరించుకుంది. హైమాక్స్ లైట్లు ఏర్పాటు పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ఈఓ మాట్లాడుతూ ఆలయంలో చుట్టూ మరో మూడు చోట్ల హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటి ఏర్పాటు వల్ల రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని చెప్పారు.హైమాక్స్ లైట్లు ఏర్పాటుకు సహకరించిన కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

చైన్ స్నాచర్ల నుంచి రూ.8 లక్షలు, 12 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ముగ్గురు చైన్ స్నాచర్లను జిల్లా స్పెషల్ బ్రాంచి, సిసిఎస్ పోలీసులతో కలసి వేర్వేరుగా అరెస్టు చేసిన గార్లదిన్నె, అనంతపురం రూరల్ పోలీసులు సుమారు రూ. 8 లక్షల విలువ చేసే 12 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఇన్చార్జి ఎస్పీ ఆర్. విజయభాస్కర్ రెడ్డి గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం సిసిఎస్, గార్లదిన్నె పోలీసులు చేసిన అరెస్టు, స్వాధీనం వివరాలు 1 ఏనుముల మారుతి ప్రసాద్, వెంకటాంపల్లి గ్రామం, కంబదూరు మండలం, 2.మూడవత్ రాష్ణ నాయక్, వెంకటాంపల్లి గ్రామం కంబదూరు మండలం, ఈ ఇద్దరు నిందితులు మంచి స్నేహితులు. క్రికెట్ బెట్టింగ్, పేకాట, తదితర వ్యసనాలకు ఆలవాటుపడి అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి, వ్యసనాల కొనసాగింపు కోసం ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. చైన్ స్నాచింగులు పాల్పడాలని వ్యూహరచన చేసుకున్నారు. శివారు ప్రాంతాలు, జన సంచారం లేని ప్రదేశాలలో మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగులకు పాల్పడుతూ వచ్చారు. ఈ ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్లి అనంతపురము, గార్లదిన్నె, తదితర ప్రాంతాలలోని ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగులకు పాల్పడ్డారు. ఊరి బయట, జన సంచారం లేని ప్రాంతాలలో మహిళలను అనుసరించడం, చుట్టూ పరిస్థితులను పరిశీలించడం, అనువైన సమయంలో మహిళల మెడలో ధరించిన చైన్లను లాక్కెళ్లారు. ఇలా దొంగలించిన బంగారు ను తక్కువ ధరకే విక్రయించి వచ్చిన సొమ్మును జల్సాలకు వినియోగించారు. గత ఏడాదిన్నర కాలంలో అనంతపురం 2 టౌన్, 3 టౌన్, తాడిపత్రి, ధర్మవరం, బత్తలపల్లి, కర్నాటక రాష్ట్రం బళ్లారి, సింధనూరు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేశారు. వీరి పై గతం లో అనంతపురము ఒన్ టౌన్, టూటౌన్, తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్లలో చైన్ స్నాచింగ్ కేసు మరియు కర్నాటక రాష్ట్రం పావగడ నందు చైన్ స్నాచింగ్ కేసులు ఉన్నాయి. జిల్లాలో చైన్ స్నాచర్లపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా వేశారు. అనంతపురం సిసిఎస్ సి.ఐ లు ఇస్మాయిల్, వెంకటేష్ నాయక్, జనార్ధన్ గార్లదిన్నె ఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ జయ చంద్రారెడ్డి, తిరుమలేష్... కానిస్టేబుళ్లు రంజిత్, బాలకృష్ణ, షామీర్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమా చారంతో వీరిని గార్లదిన్నె సమీపంలో ఈరోజు పట్టుకున్నారు. జిల్లా ఇన్చార్జి ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి ఈ పోలీసు బృందాలను అభినందించారు. జిల్లా స్పెషల్ బ్రాంచి, సిసిఎస్ పోలీసుల సమాచారంతో అనంతపురం రూరల్ పోలీసులు అరెస్టు చేసిన నిందితుడి వివరాలు బి.వేణు, కేశేపల్లి గ్రామం, నార్పల మండలం ఇతను ఇండియన్ ఆర్మీ జవాన్‌గా పని చేస్తున్నాడు. ప్రస్తుతం ఇతను సెలువుపై అనంతపురం వచ్చాడు. క్రికెట్ బెట్టింగ్, పేకాట లాంటి వ్యసనలకు ఆలవాటుపడి ఇతను అప్పులు చేసుకున్నాడు. ఎలాగైనా డబ్బులు ఆయాచితంగా సంపాదించాలని అనుకున్నాడు. చైన్ స్నాచింగులు చేయడం చాలా సులభమని భావించాడు. ఊరి బయట జనసంచారం లేని చోట, మహిళలను టార్గెట్ చేసి అనంతపురం నగరంతో పాటు కురుగుంటలో చైన్ స్నాచింగులు చేశాడు. జిల్లా స్పెషల్ బ్రాంచి, సిసిఎస్ పోలీసుల సమాచారం మేరకు అనంతపురం డీఎస్పీ బి.వి.శివారెడ్డి పర్యవేక్షణలో అనంతపురము రూరల్ సి.ఐ రామకృష్ణా రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గిరి బాబు కానిస్టేబుళ్లు శివయ్య, పాండవ, ప్రసాద్, రాంమోహన్ రెడ్డి, రాజశేఖర్ లు బృందంగా ఏర్పడి చైన్ స్నాచింగుల కట్టడిపై నిఘా వేశారు. పక్కా రాబడిన సమాచారం మేరకు కట్టకిందపల్లి సమీపంలో ఈ నిందితుడిని అరెస్టు చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 05, ఏప్రిల్ 2024

స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆర్జీ పవిత్ర

విశాలాంధ్ర-మడకశిర : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గం నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ఆర్జీ పవిత్ర తెలిపారు. మడకశిర ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్‌జి పవిత్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్నానని ప్రజలు ప్రతిఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. ఇక్కడ ప్రజలు ఎప్పుడూ ప్రధాన పార్టీలను చూసి విసిగి పోయారన్నారు. తనను గెలిపిస్తే కుల మత పార్టీలకు అతీతంగా మడకశిరను అభివృద్ధి చేసి చూపి స్తామని తెలిపారు. ఎంతమంది ఎమ్మెల్యేలు,మంత్రులు అయినప్ప టికీ వారు స్వతంత్రంగా కోట్లకు కోట్లు అక్రమంగా సంపాదించారే కానీ ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదన్నారు. నియోజ కవర్గంలో అభివృద్ధి కూడా శూన్యమన్నారు. ప్రజల్లో మమే కమై ఎల్లప్పుడు సేవ చేస్తున్నాని తెలిపారు.అందువలన నేను తొలిసారిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రజలు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఈ సందర్భంగా విన్నవించుకొన్నారు.

ఎమ్మెల్యే అవినీతి కోటలు కూల్చడానికే వచ్చాను : సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అవినీతి కోటలు కూల్చడానికే తాను ఉమ్మడి అభ్యర్థిగా ధర్మవరానికి రావడం జరిగిందని, అందరి సహాయ సహకారాలతో తాను అధిక మెజారిటీతో గెలుస్తానని ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మొట్ట మొదటిసారిగా ధర్మవరానికి వారు విచ్చేయడంతో పట్టణ ప్రజలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో వారికి స్వాగతం పలికారు. సత్య కుమార్ యాదవ్ వెంబడి టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్తోపాటు టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం. శేఖర్‌లు ఉన్నారు. సత్య కుమార్ యాదవ్ పర్యటన ఎర్రాయపల్లి నుంచి ధర్మవరం వరకు వేలాదిమంది టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు నడుమ ఎండను లెక్కచేయకుండా కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. తదుపరి గజమాలతో సత్యకుమార్ యాదవ్ కు, పరిటాల శ్రీరామ్కు, డీకే పార్థసారధికి ప్రజలు పట్టం కట్టారు. రోడ్ షోలో సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, బి.కె పార్థసారథి చేసిన సంచలన వ్యాఖ్యలు ప్రజలను ఉత్తేజపరిచాయి. అడుగడుగునా ఘన నిరాజనంతో వారి పర్యటన కొనసాగింది. ఉమ్మడి పార్టీల జెండాలతో పట్టణం జన సముద్రంగా మారింది. అనంతరం సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ చేనేత వ్యవస్థను బాగు పరచడమే లక్ష్యమని, నియోజకవర్గ సమస్యలన్నింటినీ తాను తప్పక తీరుస్తానని హామీ ఇచ్చారు, స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఆయన భాషలోనే సమాధానం ఇవ్వడంతో ప్రజల యొక్క కేరింతలు మారుమోగాయి. అందరి లెక్కలు తేల్చేందుకే ధర్మారం వచ్చాను అని సత్యకుమార్ మాటలు అందరినీ ఉత్తేజపరిచాయి. తొలిసారి తాను ధర్మవరం రావడానికి ఇంతటి ప్రజల ఆదరణ నాకు లభించడం అదృష్టంగా భావిస్తానని అదేవిధంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల నుండి తాను ప్రజల ద్వారా అధిక మెజారిటీతో గెలుస్తానని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, సీనియర్, జూనియర్ నాయకులతో తాను కలిసి పని చేస్తానని వారు తెలిపారు. తన పర్యటనలో వేలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అక్కడక్కడ రోడ్ షోలో సత్యకుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, బి.కె పార్థసారథి మాట్లాడిన మాటలు హోరెత్తించాయి. అనంతరం పరిటాల శ్రీరామ్ బికె పార్థసారథి మాట్లాడుతూ సత్య కుమార్ యాదవ్ కు మా పూర్తి మద్దతు ఉందని, మా పార్టీ తరఫున సత్య కుమార్ యాదవ్‌ని తప్పక అధిక మెజార్టీతో గెలుపు గెలిపించుకుంటామని తెలిపారు. ఇక్కడ చేనేతలు రైతులు కూలీలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం దొరకాలంటే సత్యకుమార్ ఎంఎల్ ఎమ్మెల్యే కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇప్పటికే ఢిల్లీలో ధర్మారం పేరు వినిపించిందని సత్య కుమార్ గెలుపు తర్వాత అస్తిలో ఈ పేరు నిత్యం వినిపిస్తూనే ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, పని కుమార్, పరిసే సుధాకర్, కమతం కాటమయ్య ,పురుషోత్తం గౌడ్, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వందల సంఖ్యలో పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళ్లర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొత్తచెరువు: మండల పరిధిలోని కేసాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు మాజీ డీలర్ కేశవరెడ్డి, అనారోగ్యంతో గురు వారం మృతి చెందాడు. విషయం తెలుసుకొని పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి, ఆ గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మేము అండగా ఉంటాము ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్ నరేందర్ రెడ్డి, వైసీపీ నాయకులు ఉన్నారు.

టీడీపీలోకి చేరిన 80 వైసీపీ కుటుంబాలు

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని దుద్దెబండ పంచాయతీ నుంచి సీనియర్ వైసీపీ నాయకులు గొల్లపల్లి బోయ రామకృష్ణతో పాటు 50 వైసీపీ కుటుంబాలు పెను కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గుట్టురు పంచాయతీ నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో 30 కుటుంబాల వైసీపీ పార్టీ విడి టీడీపీలో చేరారు. వారందరికీ కండువా తప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సవితమ్మ అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలందరూ ఏకతాటి పైకి వచ్చి చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని, సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు గురించి వివరించారు. టీడీపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు నిర్విఘ్నంగా జరగడం సంతోషదాయకం

విశాలాంధ్ర-కదిరి: శ్రీమద్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి పక్షం రోజులపాటు ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా నిర్విఘ్నంగా జరగడం సంతోష దయాకమని ఆలయ కార్య నిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పాటు పాత్రికేయులు చేసిన సేవలు ఎన్నటికీ మరువ లేనని ఆయన తెలిపారు. అనంతరం పాత్రికేయులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందచేశారు.

హిందూపురం ఎంపీ అభ్యర్థిగా బూదిలి ధనుంజయ

విశాలాంధ్ర-కదిరి: నేషనల్ నవ క్రాంతి పార్టీ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా బూదిలి ధనుంజయ పోటీ చేస్తున్నట్లు ఆయన తెలి పారు. పట్టణంలో ఆయన నివాసంలో నేష నల్ నవ కాంతి పార్టీ వ్యవస్థాపకులు కనకం శ్రీనివాసరావు చేతుల మీదుగా బీఫామ్ అందు కున్నారు. నేషనల్ నవ క్రాంతి పార్టీ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతకి రాజకీయాల్లోకి అవకాశం కల్పించే దిశగా తమ పార్టీ అడుగులు వేస్తుందని తెలిపారు. ధనుంజయ మాట్లాడుతూ నమ్మకం ఉంచి పార్టీలో ఎంపీ అభ్యర్థిగా నన్ను ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

నేడు అగళిలో జయహో బీసీ సదస్సు

విశాలాంధ్ర - అగళి : ఎన్ని కల ప్రచార కార్య క్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో శుక్ర వారం మధ్యాహ్నం ఒంటి గంటకు జయహో బీసీ సదస్సు కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని అధిక సంఖ్యలో బీసీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. మడకశిర టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ఈరన్న సునీల్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ఎం.ఎం. పాళ్యం లోని ముత్తరాయ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు., అనంతరం ఎంఎం పాళ్యం, అగళి, అగళి ఎస్సి కాలనీ (మారమ్మ దేవాలయం వద్ద పూజ కార్యక్రమం), రామాపురం మధ్యాహ్నం 1గంటకు ఆర్.కె. ఫంక్షన్ హాల్ లో జయహో బీసీ సదస్సు అనంతరం నందరాజనపల్లి, ఇరిగేపల్లి, ఇరిగేపల్లి గొల్లహట్టిలో ప్రచారాన్ని నిర్వహిస్తారన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, జనసేన అభిమానులు, బీజేపీ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు.

ఘనంగా రాతి గోపురం, ఆలయ కమిటీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని యాదవ వీధిలోని స్వయంభు వరసిద్ధి వినాయక దేవస్థానంలో గర్భగుడి పై భాగములో రాతి గోపురం ప్రతిష్టను వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తాదులు, దాతలు, కమిటీ అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మాల గుండ్ల మల్లికార్జున, కార్యదర్శి రమణారెడ్డి, సహాయ కార్యదర్శి కోటి వెంకటేష్, కోశాధికారి పిన్ను సురేష్ బాబు మాట్లాడుతూ మూడు కోట్ల రూపాయల అంచనాతో ఈ ఆలయ నిర్మాణం జరుగుతున్నదని, దాతల సహాయ సహకారములతోనే నిర్మాణం వేగవంతంగా అవుతోందని తెలిపారు. ఆలయ కట్టడాలు పూర్తిగా రాతితోనే నిర్మాణం జరుగుతోందని, 25 అడుగుల ఎత్తులో క్రేన్ సహాయముతో ఈ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్చకులు సుబ్రహ్మణ్యం శాస్త్రి, రాజాలు తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రస్తుతం ఇంకనూ దాతల సహాయ సహకారాలు ఎంతో అవసరమని, ఆసక్తిగల దాతలు ఆలయంలో సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు, దాతలు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర-కొత్తచెరువు: టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. కొత్త చెరువులో జయహో బిసి కార్య క్రమం నిర్వహించారు. ముందుగా నాలుగు రోడ్ల కూడలి ఎన్టీఆర్ విగ్రహానికి, నెహ్రూ, కృష్ణదేవరాయలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బసవన్న కట్ట వీధి వరకు సాగింది. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు వైసీపీ నుండి టిడిపి లోకి 150 కుటుంబాలు చేరడంతో వారికి పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి 13 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. అప్పులు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు అన్నారు రాష్ట్రంలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. ప్రజల పైన అధిక భారాలు వేస్తూ విద్యుత్ చార్జీలు రవాణా చార్జీలు నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచారు అన్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు బతకాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు అన్నారు. సకాలంలో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పంపిణీ చేయకుండా వైసీపీ ప్రభుత్వం కుట్ర పొందిందన్నారు. సకాలంలో బ్యాంకుల్లో డబ్బులు జమ చేయకపోవడంతోనే ఆలస్యం అయిందన్నారు. ఈ తప్పును టిడిపి పైన వేయడం వారికి తగదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీలకు కూడా నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుబడింది అన్నారు. రహదారులు వీధిలైట్లు తాగునీరు సౌకర్యాలు లేక ఇబ్బం దులకు గురి చేస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె తనయుడు వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు నాగేందర్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, గాజుల చంద్రమోహన్ ,బోయరాజు, రామ్మోహన్ ,నాయుడు, కిరణ్, రాహుల్, వంశీ కిషోర్ ,వై విమురళి, సమ్మిటి చంద్ర ,హరి, ఆర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓటు ద్వారా చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర-మడకశిర: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరినందుకు జన మంతా జగనన్న వెంటే ఉన్నారని మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈర లక్కప్ప అన్నారు. గురు వారం ఎమ్మెల్యే అభ్యర్థి నాయకులతో కలిసి గంగుల వాయి పాళ్యం, గోవిందాపురం పంచా యతీల్లోని గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచాం న్ని నిర్వహించి ఇంటింటా వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎం గా ఆశీర్వదిం చడంతోపాటు తనను పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 70శాతా పైగా ఓటర్లు జగనన్న మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. జగనన్న పాలనలో పైసా ఖర్చు లేకుండా అర్హత ప్రామాణికంగా తీసుకొని అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. మడక శిర ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తనను గెలిపించాలని కోరారు. చంద్ర బాబు మాయమాటలను ప్రజలు నమ్మరని రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్బీ నర్సయ్య గౌడ్,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్రవక్కలిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ నళిని,రాష్ట్ర కార్య దర్శులు వైసి గోవర్ధన్ రెడ్డి,రవిశేఖర్ రెడ్డి,జిబి శివకుమార్, రంగేగౌడ్,వాగేష్,పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప,జడ్పిటిసి సరోజమ్మ మూర్తి, ఎంపీపీలు జడ్పీటీసీలు సచివాలయ కన్వీనర్లు పట్టణ మండల కన్వీనర్లు వివిధ విభాగాల నాయకులు గోవిందాపురం సత్యనారాయణ, రవి, నారాయణస్వామి, కేపీ దివాకర్,నరేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, సోషల్ మీడియా తాలూకా కన్వీనర్ మధు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర-గోరంట్ల: శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండల పరిధిలోని గంగంపల్లి పంచాయతీలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటగా ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదర్శ విద్యా సంస్థల అధినేత తేదేపా సీనియర్ నాయకుడు పెద్దరాసు సుబ్ర మణ్యం విచ్చేసి సవితమ్మకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పంచాయతీలో ఎగువ గంగం పల్లి, దిగువ గంగంపల్లి,దాసి రెడ్డి పల్లి తండా, గోపి దేవర పల్లి,గంగంపల్లి తండా, గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ చంద్ర బాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్, గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్ని కల్లో టీడీపీ ప్రభుత్వమే వస్తుందని తెలిపారు. పెనుగొండ మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు, మండల కన్వీనర్ సోమశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహ ప్ప, గోరంట్ల మాజీ సర్పంచ్ నిమ్మల చంద్ర శేఖర్, మాజీ కన్వీనర్ పులేరు సుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, జయ రామ్, నరసింహులు, గంగిరెడ్డి, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, బాలకృష్ణ చౌదరి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఉత్తమ రెడ్డి, మాజీ సర్పంచ్ కమ్మవారిపల్లి సుధాకర్ రెడ్డి, కన్నారెడ్డి, గోరంట్ల మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, నీల కంఠారెడ్డి, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, పచ్చా సోమశేఖర్, పచ్చా అశోక్,ఉమర్ ఖాన్, జీలాన్, రఫీ, అమానుల్లా, చిన్న వెంకట రాముడు, నాగ రాజు, శ్రీనివాసులు, మల్లిఖార్జున, చెన్నుపాటి లక్ష్మి నారాయణ, పూల రుద్ర(ట్రైలర్),మాజీ సర్పంచ్ సక్రే నాయక్,మాజీ సర్పంచ్ రామ స్వామి, మాజీ సర్పంచ్ బుమిరెడ్డి కొడుకు రవీంద్ర రెడ్డి, మామిడి కాయల నాగేంద్ర, మామిడి కాయల రాజా, కుమ్మర వేంకట శివ, కుమ్మర మోహన, రమేష్, చెన్నుపాటి సూరి, తూమాటి హరిథతు, నాయకులు పాల్గొన్నారు.

నీట్ ఎండీఎస్ పరీక్షల్లో ఆల్ ఇండియా 29వ ర్యాంకు సాధించిన అంబటి నైమిశ

విశాలాంధ్ర-ధర్మవరం: నీట్ ఎండిఎస్ పరీక్ష ఫలి తాలలో ఆల్ ఇండియా 29వ ర్యాంకును శ్రీసత్య సాయి జిల్లా ధర్మవరం విద్యార్థిని అంబటి నైమిశ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా తల్లి దండ్రులు నాగరాజు, తల్లి అర్చన మాట్లాడుతూ నైమిశా చిన్న తనం నుండి చదువు పట్ల ఎంతో ఆసక్తిని చూపేదని, పట్టుదలతో, శ్రమతో కష్టపడి, ఇష్టపడి చదువుతూ చదువుపట్ల అధికంగా మమకారం చూపు తోందని తెలిపారు. పదో తరగతిని యశోద కాన్సెప్ట్ స్కూల్లో, ఇంటర్మీడియట్ను హైదరాబాద్ నారాయణ కాలేజీలో చదివిందని వారు తెలిపారు. నీట్ ఎండీఎస్ పరీక్ష ఫలితాలలో 29వ ర్యాంకును సాధించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంబటి నైమిశ మాట్లా డుతూ తల్లిదండ్రులు గురువుల ప్రోత్సాహకరముతోనే తాను ఇంతటి ర్యాంకు ను సాధించడం సంతోషాన్ని కలిగిస్తుందని, ప్రజలకు సేవా భావంతో ముమ్ముందు తన కార్యక్రమాన్ని కొనసాగిస్తానని వారు తెలిపారు. నీట్ ఎండీఎస్ కోచింగ్ను కర్ణాటకలోని దావనగిరిలో తీసుకున్నానని తెలిపారు. నాగరాజు అర్చన తల్లిదండ్రులకు ఆమె మొదటి సంతానం. తమ్ముడు నిఖిల్ దత్త ఇంజనీరింగ్ బెంగళూరులో చదువుతున్నాడని తెలిపారు. మొత్తం మీద ధర్మవరం పేరు ప్రతిష్టాలను నైమిశాకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

బీజేపీ తీర్థం పుచ్చుకున్న డోలా రాజారెడ్డి

విశాలాంధ్ర - ధర్మవరం: సేవా తత్పరుడు, అనునిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ 28వ వార్డు ప్రజల కష్టాలలో అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేసే సేవా తత్ప రుడు 28వ వార్డు వైసిపి ఇన్చార్జ్ డోలా రాజారెడ్డి గురు వారం ఎన్డీఏ ధర్మవరం నియో జకవర్గం అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక పాండురంగ స్వామి సర్కిల్‌లో గురువారం మధ్యాహ్నం జరిగిన సమావేశంలో 28వ వార్డు వైసిపి ఇన్చార్జి డోలా రాజారెడ్డి, వైసీపీ నాయకురాలు కంచం లీలావతి, బీసీ సంఘం ఐక్యవేదిక నాయకులు శ్రీరాములు తదితరులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా సత్య కుమార్ డోలా రాజారెడ్డి తదితరులకు బిజెపి కండవాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డోలా రాజారెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోవు ఎన్నికల్లో ధర్మవరం అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థి సత్య కుమార్ గెలుపునకు తన వంతు కృషి చేస్తానన్నారు. పార్టీ అభివృద్ధి కొరకు తాను అనునిత్యం పోరాటానికి సల్పుతానని తెలిపారు.

చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తాయి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజల దాహార్తిని చలివేంద్రాలు తీరుస్తాయని 29వ వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి బాలిరెడ్డి సుజాత, వైసీపీ పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రేగాటిపల్లి రోడ్డు కాలభైరవేశ్వర స్వామి దేవాలయం దగ్గర వేశవ కాలమును దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని దంప తులు ప్రారంభించారు. అనంతరం బాలిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ధర్మవరంలో ఎండ తీవ్రత అధికంగా ఉందని, ఆశక్తి గల దాతలు ఎవరైనా సరే పట్టణములో ఎక్కడైనా చలివేంద్రాలు ప్రారంభించి ప్రజల యొక్క దాహార్తిని తీర్చి మానవతా విలువలను పెంచాలన్నారు. ఈ చలివేంద్రం ఏర్పాటుచేసిన నిర్వాహకులను బాలిరెడ్డి దంపతులు అభినందించారు. వార్డు ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-గుడిబండ: మండ లంలోని కేకాతి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ ఆధ్వర్యంలో వైసీపీ లో చేరారు. నరేంద్రప్ప, నంద కుమార్, గిరీష్, శివ లింగప్ప, నాగ భూషణ, గంగప్ప, జంబలబండ చంద్ర, శివరావు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశ్వత్, మండల బీసీ సెల్ అధ్యక్షులు పాండు, గిరిధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే బిసి కాలనీకి చెంది న హాసిని, గురువారం అనా రోగ్యంతో మృతి చెందింది అంత్య క్రియలు నిర్వహించ దానికి ఎవరూ లేకపోవడంతో ఆ కాలనీకి చెందిన కొందరు యువకులు పుట్టపర్తికి చెందిన కతమత్ ఏ కల్కు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శామీర్, కు సమాచారం ఇవ్వడంతో వారు ఇక్కడికి వచ్చి ఈ మృదేహానికి వైకుంఠ రథం ద్వారా స్మశానానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. షాకీర్, సాందు, సాయి, మాతాంగి షమీవుల, సాహిత్, బాలాజీ, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవసేవే.. దైవ సేవ

విశాలాంధ్ర-ధర్మవరం: మానవసేవే దైవ సేవ అవుతుందని శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 90 మంది రోగులకు పాలు, బ్రెడ్డు, బిస్కెట్లు ,వాటర్ ప్యాకెట్స్ లను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా పెనుకొండ పట్టణానికి చెందిన వీఆర్వో బాలయ్య నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు దాతలు సహాయ సహకారాలు అందించడం మాకెంతో సంతోషాన్ని ఇస్తోందని, ఆసక్తిగల దాతలు కూడా మమ్మల్ని సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి, డాక్టర్ నజీర్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలకు వీరి సేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వివిధ రూపేనా సహాయ సహకారాలు శ్రీ సత్యసాయి భజన మండలి వారు నిర్వహించడం పట్ల వారు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో సీనియర్, జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో నూతన బార్ అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా సింగం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా గోపికృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎంఏ ఖరీమ్, కార్యదర్శిగా భార్గవి, కోశాధికారిగా అబ్దుల్ షాట్ ,కమిటీ సభ్యులుగా ఈడప బత్తిని ప్రసాద్, బాబా ఫక్రుద్దీన్, శంకరయ్య, మోహన్, నరసింహమూర్తి, పెద్దన్న, శివకుమార్లను ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ వారు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికై తాము నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవం డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు పాల్గొన్నారు. తదుపరి ముఖ్య అతిథుల చేత జాతీయ పతాక ఆవిష్కరణ, పాఠశాల పతాక ఆవిష్కరణ క్రీడల ఆవిష్కరణ నిర్వహించారు. క్రీడాకారులతో కలిసి స్పోర్ట్స్ టార్చ్ వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, క్రీడల్లో రాణించడం వల్ల విద్యార్థులలో శారీరక మానసిక, పోటీ తత్వం పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో మంచి ప్రతిభను ఘనపరిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పాఠశాల విద్యార్థులు చేసిన పలు క్రీడా విన్యాసాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు, క్రీడాకారులకు, మెమెంటోలు, మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. తదుపరి 2023-24 లో యూకేజీ పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే ని కూడా ఘనంగా నిర్వహించారు. కరెస్పాండెంట్ శెట్టిపి నిర్మల జయచంద్రా రెడ్డి, డైరెక్టర్ శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి, శెట్టిపి పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 05, ఏప్రిల్ 2024

ఎన్నికలే ప్రధానం, ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరగాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గురువారం ఎన్నికల ప్రక్రియలో పిఓలు, ఏపీవోల పాత్ర ఎంతో కీలకమని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎన్నికలే ప్రధానమని విధులకు ఎలాంటి మినహాయింపులు లేవని కలెక్టర్ అరుణ్ బాబు స్పష్టం చేశారు. గురువారం పెను కొండ-158 నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు నిర్వర్తించనున్న ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల కొరకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 13న హిందూపురం పార్లమెంట్-20, 6 శాసనసభ స్థానాలకు జరగనున్న ఎన్నికలలో విధులు నిర్వర్తిస్తున్న పిఓ, ఏపీవోలు ప్రస్తుత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి సందేహాలు ఉన్నా కూడా వాటిని వెంటనే ఈ శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనీల ద్వారా నివృత్తిని చేసుకోవాలని సూచించారు. అనంతరం పోలింగ్ నిర్వహణకు సంబంధించి అధికారులకు అవగాహన కల్పిస్తూ పలు అంశాలపై సూచించారు. ముఖ్యంగా పోలింగ్ జరిగే ముందు రోజు అనగా 12-5- 2024వ తేదీన ఉదయం 8 గంటలకు ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని, అలాగే కేటాయించిన పోలింగ్ స్టేషన్ ఇతర పోలింగ్ సిబ్బందిని గుర్తించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలో అవసరమైన పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం జాగ్రత్తగా తీసుకొని పోలింగ్ విధులకు హాజరుకావాలని అదే విధంగా పోలింగ్ ముగిసిన రోజు సాయంత్రం బాధ్యతగా ఈవీఎం లు, పి వో డైరీ ఇతర వాటిని రిసీవింగ్ సెంటర్ కు అప్పగించాలన్నారు. ప్రధానంగా తప్పనిసరిగా కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ యూనిట్, గ్రీన్ సీల్, స్పెషల్ ట్యాగ్, టెండర్ ఓట్లు తెలుపు, పింక్ బ్యాలెట్ పేపర్ రంగు ల నంబర్లను నోట్ చేసుకోవాలి అని తెలిపారు. మరి ముఖ్యంగా ఈవీఎంల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళి సజావుగా జరిగే విధంగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వెంటనే పోలింగ్ గది నమూనా అనుకూల పరిస్థితులను గమనించి అవసరమైన మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. ప్రధానంగా పి.వో. డైరీ నిర్వహణ ,మాక్ పోలింగ్ ,ఓటింగ్ నిర్వహణ తదితర అంశాలపై దృష్టిని సారించాలన్నారు. ఓటింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు జరుగుతుందని అందువల్లపోలింగ్ రోజున ఉదయం 5 గంటలకు పోలింగ్ ఏజెంట్ల నుండి ఫారం-10 తీసుకొని వారిని లోక్ సభ, అసెంబ్లీకి వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అదే ఫారంలో అభ్యర్థి మరియు ఎలక్షన్ ఏజెంట్ సంతకాన్ని సరిచూసుకోవాలన్నారు. ఏజెంట్ అదే పోలింగ్ కేంద్రానికి గాని లేదా అదే అసెంబ్లీకి చెందిన వారే ఉండే విధంగా గుర్తించాలన్నారు. ఒక అభ్యర్థికి ఒక ఏజెంట్ ఇద్దరు రిలీవ్ ఏజెంట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి ఒత్తిళ్లకు ఆందోళనకు గురికావద్దని, విధుల పట్ల చిత్తశుద్ధి కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. నేడు ఎన్నికల విధుల శిక్షణలో భాగంగా గత రెండు రోజులుగా తొలివిడత శిక్షణ కార్యక్రమం జరిగిందని, మరో మారు రెండవ విడత శిక్షణలో అధికారులు హాజరుకావాలని తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి అధికారులకు ఈ శిక్షణ కార్యక్రమంలో పంపిణీ చేసిన హ్యాండ్ బుక్ లో ఇంగ్లీషు, తెలుగు భాషలో ఉన్న విషయాలను కులకుశంగా గ్రహించి ముఖ్య అంశాలను గుర్తు పెట్టుకున్నట్లయితే సులభతరంగా సమర్థవంతంగా విధులు పూర్తి చేయవచ్చునని కలెక్టర్ సూచించారు. పెనుకొండరిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, అసెంబ్లీ నియోజకవర్గం తాహసిల్దారులు పిఓలు, ఏపీవోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో చోరీలు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలో రోజురోజుకు చోరీలు విపరీతంగా జరుగుతూ ఉండడంతో ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. బుధవారం రాత్రిలో ఏకంగా మూడు ప్రాంతాల్లో చోరీలు జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ వెనుక వీధిలో కాపురం ఉంటున్న శివ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే రోజువారీగా తన ఇంటి ముందు ఏపీ 02 టి ఈ 15 96 నంబర్ గల అప్పి ప్యాసింజర్ ఆటోను ఆపి ఉండగా తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని బాధితుడు శివ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా పట్టణంలోని బూడిద తిన్న ప్రాంతంలో నేత కార్మికుడు వేణుగోపాల్ వేడిమికి తట్టుకోలేక ఇంటికి తాళాలు వేసి మిద్దె పైన తన భార్య పిల్లలతో నిద్రిస్తుండగా ఇంటికి తాళాలు పగలగొట్టి లోపలి ప్రవేశించి ఇంటిలోని రెండు లక్షల నగదు నెక్లెస్ తో పాటు ఐదు ఉంగరాలను ఎత్తుకెళ్లినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు, పంచాయతీ వాటర్ మెన్ జయచంద్ర ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్ళగా ఇంటికి తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి 40 వేల నగదు 25 గ్రాముల నెక్లెస్ కమ్మలు వెండిపట్టీలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వాపో యాడు. చోరీ సంఘటనలపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు, దీంతో పోలీసులు బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా ఎమ్మెల్యే తనయుడు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని మహమ్మదా బాద్ గ్రామ పంచాయితీ పరిధిలోని పట్రవాండ్ల, సంగీతం పల్లి, తిమ్మిరి కుంట పల్లి, బావి చెరువు పల్లి, నిలువు రాతి పల్లి గ్రామలలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు కిషన్ రెడ్డి గడప గడపకు తిరుగుతూ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి జగనన్న చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి మరొకసారి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని జగనన్న ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని. కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శిక్షణ రోజును ఆన్ డ్యూటీగానే పరిగణించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఎన్నికల విధులలో భాగంగా పిఓలుగా ఏపీవోలుగా శిక్షణ కొరకు హాజరయ్యే ఉపాధ్యాయులకు శిక్షణ రోజును ఆన్ డ్యూటీ గా పరిగణించాలని యూపీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, సుధాకర్ కలెక్టరేట్లో అందుబాటులో ఉన్న ఏవో రామాంజనేయ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గురు, శుక్రవారలలో పిఓ, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా శిక్షణకు హాజరైన వారికి ఆన్ డ్యూటీ గానే పరిగణించాలే తప్ప కంపెన్సివ్ సెలవుగా పరిగణించరాదని వారి డిమాండ్ చేశారు. ఎన్నికల శిక్షణ రోజులను మరొక సెలవు దినాల్లో పనిచేయాలని అధికారులు చెప్పడం ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధమన్నారు. కాబట్టి కంపెన్సిటి సెలవులను ఎత్తివేయాలని కోరుతున్నామన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే వలంటీర్ల తప్పా..

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలగడప గడపకు అందించడమే వలం టీర్ల తప్పా అని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పేర్కొన్నారు. గురు వారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పండుటాకులపై ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కక్ష కట్టారని తెలిపారు.టీడీపీ కూటమి నాయకులు వాలంటీర్లపై చేసిన ఫిర్యాదు వల్ల నేడు రాష్ట్రంలోని ప్రతి అవ్వా తాత ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ప్రాణాలు సైతం పోగొట్టు కుంటున్నారన్నారు. వలంటీర్లను సేవ చేయకుండా చేసిన చంద్రబాబుకు పేదల ఉసురు తప్పకుండా తగులుతుందని తెలిపారు.పండగ రోజైనా, ఆదివారం అయినా ఆపకుండా పేదలకు సేవ చేస్తున్న వాలంటీర్లు అంటే చంద్రబాబు కు అంత ద్వేషం ఎందుకని ప్రశ్నించారు.కరోనాలో వారు చేసిన సేవలకు దేశంలోనే గుర్తింపు పొందారని కేవలం ఐదు వేలు భత్యం తీసుకుంటూ ప్రజలకు సేవ చేస్తున్న గ్రామ సేవకులు వాలంటీర్లన్నారు.

నిత్యవసరాల పంపిణీ జాగ్రత్తగా చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఎంసిసికి లోబడి ఇంటింటికి నిత్యవసరాల పంపిణీ జాగ్రత్తగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. అనంతపురం నగరంలోని రూరల్ ఎంపీడీవో కార్యాలయం దగ్గరలోని నవోదయ కాలనీకి వెళ్లే రహదారి వద్దనున్న 80 ఫీట్ రోడ్ లో ఇంటింటికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసే ఎండియు వాహనాన్ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి నిత్యవసర సరుకులు కింద ప్రస్తుతం బియ్యం, చక్కర, రాగులు, జొన్నలు, మున్సిపాలిటీలో గోధుమపిండి పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. రాగిపిండి, జొన్నలు నాణ్యతగా ఉన్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా నిత్యవసర సరుకులు ఇంటింటికి చేరాలన్నారు. ఎన్నికల కోడ్ కి లోబడి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాగిపిండి, జొన్నలు నాణ్యతగా ఉన్నాయని ఇంటింటికి సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శోభారాణి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో జగన్ రెడ్డి వైఫల్యం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: రాష్ట్రంలో ప్రతినెల ఒకటో తారీఖున వికలాంగులు, వృద్ధులకు అందించే సామాజిక పింఛన్ల పంపిణీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఘోరంగా వైఫల్యం చెందారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో గురువారం సాయంత్రం కంబదూరు మండలం తిమ్మాపురం, జక్కిరెడ్డిపల్లి, ఓబుగానిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఆయన మీడియాతో మాట్లాడారు. వృద్ధులు వికలాంగులకు పింఛన్ అందకపోవడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుణ్యమే అని అమిలినేని అన్నారు. ఎన్నికల సంఘం, హైకోర్టు ఆదేశాలు రాకముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిన ముఖ్యమంత్రి రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తిమ్మాపురం లో తాగునీటి సమస్య బాలికల వసతి గృహం సమస్య అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటేయాలని, సూపర్ సిక్స్ పథకాలతో పేదలలో వెలుగులు నింపుతామని సురేంద్రబాబు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కంబదూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు రామ్మోహన్ చౌదరి , మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ శివన్న సీనియర్ నాయకులు శ్రీరాములు, తిప్పే స్వామి, దండా వెంకటేశులు పాల్గొన్నారు. గురువారం ఉదయం బోరంపల్లి లో జరిగిన కార్యక్రమంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు కండువా కప్పి ఆహ్వానించారు.

వైసీపీలో చేరిన 150 మంది టీడీపీ మైనార్టీ శ్రేణులు

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలో గురువారం ఇటీవల నూతనంగా వైయస్సార్సీపీలోకి చేరిన మాజీ ఎంపీపీ మరిది అన్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో 150 మంది చిలమత్తూర్ గ్రామానికి చెందిన టిడిపి మైనారిటీ సోదర సోదరీమణులు నాయకులు పలువురు టిడిపి పార్టీని వీడి వైకాపా లో చేరారు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక భర్త వేణు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, సుందర్ రాజ్, సర్పంచ్ సంధ్య తదితరులు మైనార్టీలకు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంతో పాటు చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు. అంతలోనే నమాజ్ కుయడంతో సభా ప్రాంగణమంతా మౌనం పాటించారు దీంతో నాయకులు శుభ సూచకముగా కొనియాడారు, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల గ్రామ ప్రజలు వైకాపా నాయకులు కార్యకర్తలు నడుం బిగించి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవాబ్, మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, షాకీర్, సింగల్ విండో అధ్యక్షుడు హనుమంత రెడ్డి, హరి, రాఘవేంద్ర రెడ్డి, నరసింహప్ప, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయన్ని గెలిపించడమే బాధ్యత : పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఎమ్మెల్యే కేతిరెడ్డి అవినీతి కోటలు కూల్చడానికే సత్యకుమార్ ధర్మవరం వచ్చారని.. టీడీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ తొలిసారి ధర్మవరం నియోజకవర్గంలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలో వందలాది వాహనాలతో భారీ ప్రదర్శన నిర్వహిం చారు. జిల్లా సరిహద్దు అయిన బత్తలపల్లి మండలం యర్రాయపల్లి గ్రామం వద్ద సత్యకుమార్ కు పరిటాల శ్రీరామ్‌తో పాటు టీడీపీ, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలను సత్యకుమార్ కు వేసి ఆహ్వానించారు. అక్కడి నుంచి వందలాది వాహనాలతో ప్రదర్శన ప్రారంభమైంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ ప్రదర్శన ధర్మవరం చేరుకునేందుకు సాయంత్రం 4గంటలైంది. దారి పొడువునా పూల వర్షం కురిపిస్తూ.. వందలాది మంది బీజేపీ, టీడీపీ కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ధర్మవరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నాయకులు మాట్లాడారు. ముందుగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో సత్యకుమార్ కు బాగా తెలుసన్నారు. అన్ని అంశాలపై అవగాహన చేసుకున్న తర్వాతనే ఆయన నియోజకవర్గానికి వచ్చారన్నారు. ఇక్కడ చేనేతలు, రైతులు, కూలీలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం దొరకాలంటే.. సత్యకుమార్ ఎమ్మెల్యే కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఢిల్లీలో ధర్మవరం పేరు వినిపించిందని.. సత్యకుమార్ గెలుపు తర్వాత హస్తినలో ఈ పేరు నిత్యం వినిపిస్తూనే ఉండాలన్నారు. చేనేతల ఇబ్బందుల పరిష్కారం కోసం సత్యకుమార్ కచ్చితంగా చొరవ చూపుతారని అన్నారు. అలాగే మహిళలకు ఉపాధి అవకాశాల కోసం స్టిచ్చింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తారన్నారు. మరోవైపు ముస్లింల కబరస్తాన్, హిందువుల స్మశాన వాటికల సమస్యలు ఉన్నాయన్నారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి కాబట్టి ముస్లింలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సత్యకుమార్ ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి టీడీపీ కార్యకర్త తీసుకోవాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

టీడీపీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సంక్షేమం

విశాలాంధ్ర-రొళ్ల: రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల తో పాటు బీసీలకు సంక్షేమ పథకాలు అందుతాయని మడకశిర నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార భాగంలో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ ఆవరణంలో ర్యాలీ నిర్వహించి వారిని గజమాలతో సత్కరించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం బిసిలను అభివృద్ధి పరచడంలో ఎలాంటి చర్య తీసుకోలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధితో పాటు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని బీసీలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి సంక్షేమ పథకాలు అందజే స్తామన్నారు. బాబు షూరిటీ భవిషత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మెనూపేస్టో సైతం ప్రకటించడం జరిగిందిని తెలియజేశారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారికి ఉద్యోగాలు వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత బీసీలకు రక్షణ కరువైందని పేర్కొన్నారు బీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కానీ వారికి నిధులు కేటాయించి బీసీల అభివృద్ధికి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. బిసిల కార్పొరేషన్లు రాష్ట్రంలో దిష్టిబొమ్మల నిలిచాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వి.ఎం పాండు రంగప్ప, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామప్ప. కే.ఎన్ పల్లి నరేష్,సి.సి గిరి సతీష్,కిరణ్ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని సచివాలయం 5 వాలంటీర్లు ముకుమ్మడిగా గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను మండల ప్రజాపరిషత్ ఎంపీడీవో అమృత్ రాజ్‌కు అందజేశారు. పలువురు వలంటీర్లు మాట్లా డుతూ గత ఐదేళ్ల నుంచి రాజకీయ పార్టీలకు అతీతంగా, కుల మతాలు చూడకుండా, నిష్పక్షపాతంగా సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడం జరిగిందని, టీడీపీ, వాటి మిత్రపక్ష పార్టీలన్నీ కలిసి దురుద్దేశంతో వాలంటీర్లను ఈ మూడు నెలలు విధులకు దూరంగా ఉంచాలని, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందించ కూడదని నిమ్మగడ్డ రమేష్ తో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదులు చేపించి, అవ్వతాతలు తిరిగి పంచాయితీ కార్యాలయాలు చుట్టూ తిరిగే విధంగా చేశారని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఉసురు టీడీపీ, వాటి మిత్రపక్షాలకు తగులుతుందని, ప్రజలలో తిరిగి అవగాహన కల్పించడంతో పాటు తిరిగి మరల సీఎంగా జగన్మోహన్ రెడ్డిని,ఉరవకొండ ఎమ్మెల్యేగా వై.విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించు కోవాలనే లక్ష్యంతో పని చేస్తామని తెలిపారు.

నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర-రాప్తాడు: ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గం టిడిపి అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీత అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని అయ్యవారిపల్లి ప్రసన్నాయపల్లి చిన్మయ నగర్ లో ఎన్నికల ప్రచార యాత్రను మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పరిటాల సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వమని ప్రజలను కోరి గెలిచిన తర్వాత గాలికి వదిలేశారన్నారు. దౌర్జన్యాలు దోపిడీలతో పాలన సాగించి రూ. వందల కోట్లు అక్రమంగా సంపాదించారని దుయ్యబట్టారు. ఇసుక, మట్టి, హౌసింగ్ పథకాల్లో కూడా దోచేసి రాప్తాడును అవినీతిగా తీర్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. ప్రసన్నాయపల్లి, పరిధిలోని అయ్యవారిపల్లి, చిన్మయ నగర్ లను ఏమాత్రం అభివృద్ధి చేయకుండా గాలికొలేసారన్నారు. 6000 మంది మహిళలకు ఉపయోగపడే జాకీ పరిశ్రమను తెస్తే రూ.15 కోట్లు డిమాండ్ చేసి తెలంగాణకు తరలిపోయేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కాలువల వెంబడి 8 నెలల పాటు నీళ్లు పారినా కూడా చెరువులను నింపకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. రైతును లక్షాధికారి చేస్తానన్న సీఎం జగన్ ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. గత ఎన్నికల్లో అబద్ధపు మాటలు మాట్లాడి దొంగ ఓట్లు వేయించుకొని ఎమ్మెల్యే అయిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పింఛన్లు పంపిణీ చేయవద్దని వాలంటీర్లకు ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు జారీ చేస్తే దాన్ని టిడిపి పై రుద్దడం ఎంత మాత్రం సరికాదన్నారు. టిడిపి పై అబాండాలు వేయడం తప్ప వారికి మరో పని లేదన్నారు. గత టిడిపి హయాంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చి రైతులు పంటలు పండించుకుని పొలాలు సస్యశ్యామలమయ్యేలా చేశానని అన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేసే అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబును సీఎం చేద్దామన్నారు. ఈసారి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే రెడ్డిపై భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ సారధిని మరలా దీవించండి..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులోను మరియు 17వ వార్డులను గురు వారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.వి ఉషా శ్రీచరణ్ పర్యటిస్తూ జగనన్న చేసిన అభివృద్ధిని వివరిస్తూ సంక్షేమ సారధిని రాబోయే ఎన్నికలలో మరలా దీవిస్తే సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని అలాగే ప్రతిపక్ష పార్టీల యొక్క కల్లబొల్లి మాటలు నమ్మకండి తెలుగుదేశం పార్టీ ఏ రోజు చెప్పింది చెయ్యదు కాబట్టి ఆ పార్టీని నమ్మకండి అని చెబుతూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శ్రీచౌడేశ్వరి దేవి ఉత్సవాల సమావేశం

విశాలాంధ్ర -అమడ గూరు: మండల కేంద్రంలో స్వయం భువిగా వెలసిన గ్రామ దేవత శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సమావేశాన్ని ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వ హించనున్నట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు.

చవ్వా గోపాల్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో ఉన్న భారేఇమామ్ పీర్ల సావిడి ఎత్తు తక్కువగా ఉండడం వలన ఇబ్బంది పడుతూ ఉండేవారు. ఈ విషయం కొంతమంది యువకులు చవ్వా గోపాల్ రెడ్డి కి చెప్పడంతో గోపాల్ రెడ్డి వెంటనే స్పందించి భారేఇమా మ్ పీర్ల సావిడి స్లాబ్ కి అయ్యే మెటీరియల్ ఖర్చును గోపాల్ రెడ్డి భరిస్తానని వెంటనే పనులు ప్రారంభించమని అనడంతో కృతజ్ఞత భావంతో పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పామిశెట్టి రఘురాం, మాయ కుంట్ల నారాయణస్వామి, విజన్ స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, సఫారే కోదండరావ్, యల్లపు రమణ, అచ్చు కట్ల చాంద్ బాష, సఫారే నరేంద్ర, అచ్చు కట్ల మహబూబ్ బాష, అచ్చు కట్ల బాబావలి, ఈదురుబాబా, వెంకటేష్, వలి, టిప్పు వలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మధుమతి రెడ్డిని కలసిన నాయకులు

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం నియోజకవర్గం నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డిని గురువారం లేపాక్షి మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతం చేయడానికి కావలసిన సలహాలు అడిగి తీసుకున్నరు. ఈ సారి కచ్చితముగా వైసీపీ జండా ఎగరడానికీ నాయకులకు కావలిసిన సూచనలిచ్చాలరు. అందురు కలిసి పని చేసి ఎమ్మెల్యేగా దీపికను, ఎంపీగా శాంతమ్మను గెలిపించాలని కోరారు. అంజినరెడ్డి, పులమితి సర్పంచ్ అశ్వర్థ నారాయణ తది తర నాయకులు, కార్యకర్తలు అభిమానులు కలిశారు.